## క్లుప్తంగా

### వైభవంగా దోపోత్సవం



దోపోత్సవంలో పాల్గొన్న భక్తులు

**బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందనోత్సవం, దోపోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు కాందూరి లక్ష్మి నారసింహ చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మజీద్



మజీద్

**రామన్నపేట:** రామన్నపేట బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది ఏంఏ.మజీద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఉపాధ్యక్షుడిగా యాదాసు యాదయ్య, ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, సంయుక్త కార్యదర్శిగా సంగిశెట్టి బాలరాజు, కోశాధికారిగా బి.డేవిడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శిగా బి.దినేష్, కార్యవర్గ సభ్యులుగా యేళ్ల శ్రీశైలం, నోముల స్వామి, కునూరు శ్రీనివాస్, గుంటోజు కనక చారి ఎన్నికయ్యారు. ఎన్నికల చీఫ్ అధికారిగా వై.క్రిష్టారెడ్డి, ఎన్నికల అధికారిగా దంతూరి సత్తయ్య వ్యవహరించారు.

### నేడు సర్వసభ్య సమావేశం

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు సింగల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం ప్రారంభమవుతుందన్నారు. పాలకవర్గ సభ్యులు, రైతులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

**గుండాల :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు సీఈఓ నాగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో 2024–25 అర్ధ వార్షిక ప్రణాళిక నివేదికపై చర్చించనున్నట్లు తెలిపారు. సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

### మాదక ద్రవ్యాల నియంత్రణకు సహకరించాలి

**భువనగిరి :** మాదక ద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని ఎక్సైజ్ శాఖ జిల్లా ట్రాస్క్‌ఫోర్స్ సీఐ రాధాకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని జాగృతి, నవభారత్, ఎస్ఎల్ఎన్ఎస్, వాత్సల్య డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్‌ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేవిధంగా చూడాలన్నారు. మాదక ద్రవ్యాల నివారణ కోసం కళాశాలల్లో కమిటీ వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### డీసీపీకి సన్మానం

**భువనగిరి :** డీసీపీ అక్షాంశ్ యాదవ్‌ను గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘం నాయకులు కలిశారు. డీసీపీని కలిసిన వారిలో బీఎస్పీ రాష్ట్ర నాయకుడు బట్టు రాంచంద్రయ్య, నాయ కులు కోదాడి వెంకటేశం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీ రాందేవ్, నాయకులు మహలింగం, శరత్, మధు, సాయిరాం,శంకర్, వంశీ,హరికృష్ణ తదితరులు ఉన్నారు.

### ఉచిత వైద్యశిబిరం

**భువనగిరి :** మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కమిటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలా జీ, డైరెక్టర్లు జంపాల అంజయ్య, రాంరెడ్డి, ఉపేందర్‌రావు, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి డాక్టర్ అశ్లేష, సభ్యులు సమిత్ర, జ్యోతి, ఉమా ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**వలిగొండ :** మండలంలోని సుంకిశాల గ్రామానికి చెందిన పోలేపెల్లి బాలమ్మ ఇటీవల మృతిచెందింది. వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన పైళ్ల వెంకట్ రెడ్డి, శాలిని తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం మృతురాలి కుటుంబ సభ్యులకు గురువారం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మారోజు పాండు రంగయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మంచోజు పరిపూర్ణ చారి,మొగిలిపాక నర్సింహా,పోలేపల్లి స్వామి,పోలేపల్లి హంసమ్మ, జహంగీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బియ్యం అందజేత**

**భువనగిరి :** మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఒరిగంటి శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. గురువారం మృతుడి కుటుంబాన్ని పలువురు పరామర్శించి 150కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ అశోక్, రూట్ ఆపరేటర్లు భాస్కర్, బాలరాజు, సత్యనారాయణ, బాబు, యోగి పాల్గొన్నారు.

# తవ్వారు.. పనులు మరిచారు



డ్రైయినేజీ కోసం ఇళ్ల ముందు చేపట్టిన తవ్వకాలు



ఇంట్లోకి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న మహిళ



- డ్రెయినేజీ నిర్మాణం కోసం ఇళ్ల ముందు నుంచి తవ్వకాలు
- రాకపోకలకు ఇబ్బందులు

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రంలో డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్వకాలు చేపట్టి పనులు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ సమీపంలోని నత్తార్ రైస్‌మిల్లు బజార్‌లో డ్రెయినేజీ కోసం ఇటీవల తవ్వారు. రోజుల తరబడి పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. పనులు త్వరితగతి పూర్తి చేయాల్సిన సదరు కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇళ్ల నుంచి బయటకు, బయటనుంచి ఇళ్లకు వెళ్లే పరిస్థితి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో ఆ కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు.నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఎవరూ పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. దీనికితోడు వీధుల్లోని ఇంకుడు గుంతలు ఓపెన్ చేసి వదిలేయడంతో తవ్వి వదిలేసిన గుంతలలో నిలిచిన మురుగు నీటితో దుర్వాసన వస్తోందని ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. తమ అవస్థలు మున్సిపల్ అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తి చేయించేసేందుకు చొరవ తీసుకోవాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

**కాంట్రాక్టర్‌ను హెచ్చరించాం**

రామలింగేశ్వరస్వామి ఆలయ సమీపంలో కాంట్రాక్టర్ డ్రెయినేజీ నిర్మాణాన్ని అర్ధాంతరంగా వదిలి వేయడం వాస్తవమే. డ్రెయినేజీ నిర్మాణం కోసం తవ్విన గుంతలు ప్రజలకు ఇబ్బందిగా మారాయి. ఆన్‌లైన్‌లో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనిని సబ్ కాంట్రాక్టర్‌కు ఇచ్చాడు. అతను పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశాడు. సదరు కాంట్రాక్టర్‌కు హెచ్చరించాం. త్వరతో పనులు పూర్తి చేయిస్తాం.

– కె.సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



మాట్లాడుతున్న గొంగిడి సునీత

**సాక్షి,యాదాద్రి :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విమర్శించారు. ఏప్రిల్ 27న హనుమకొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం కోసం గురువారం భువనగిరి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతాంగాన్ని ఆదుకోవాలని, రుణమాఫీ అందని రైతులకు వెంటనే రుణమాఫీ నిధులు అందించాలన్నారు. రైతు భరోసా పేరిట మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు రైతులకు బాకీ పడిన డబ్బులన్నీ వెంటనే రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకష్ణ రెడ్డి, నాయకులు కర్రె వెంకటయ్య, వస్పరి శంకరయ్య పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలి



ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

**రాజాపేట :** విద్యార్థులు చిన్ననాటి నుంచే సమాజసేవలో భాగస్వాములు కావాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, ప్రొఫెసర్ డాక్టర్ పసుల మద్దిలేటి అన్నారు. మండలంలోని రఘునాథపురంలో ఆలేరుకు చెందిన ఎస్ఆర్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ వేసవికాలం శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు సమాజంలో జరిగే సంఘటనల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్ల, బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలన్నారు. శిబిరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కటుకం రమేష్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల బడ్జెట్‌కు ఆమోదం

**ఆలేరురూరల్ :** ఆలేరు మున్సిపాలిటీ 2025–26 ముసాయిదా బడ్జెట్‌కు గురువారం మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆమోదం తెలిపారు. రాబడి , వ్యాయానికి అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

**రూ.37.22కోట్లతో బడ్జెట్..**

రూ.37.22కోట్లతో ముసాయిదా బడ్జెట్ అధికారులు రూపొందించగా మొత్తం బడ్జెట్‌లో సొంత ఆదాయం రూ.6.55 కోట్లు కాగా పన్నులు ద్వారా రూ. 2.75 కోట్లు, పన్నేతర ఆదాయం రూ. 3.81 కోట్లుగా ప్రతిపాదించారు. గ్రాంట్ల ద్వారా వచ్చే ఆదాయం రూ.30.6 కోట్లు, ఇంటి పన్ను రూ. 2.45 కోట్లు, ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ద్వారా రూ. 30 లక్షలుగా బడ్జెట్‌లో పేర్కొన్నారు. బడ్జెట్‌లో అత్యధికంగా వేతనాలు రూ.1.92 కోట్లు, పారిశుద్ధ్యం నిర్వహణ ఖర్చు రూ. 53 లక్షలు, విద్యుత్ బిల్లులు రూ. 1.03కోట్లు, గ్రీన్ బడ్జెట్‌కు రూ. 65.58లక్షలు, వాటర్ సప్‌లై మేనేజ్‌మెంట్‌కు రూ.77.50 లక్షలు, జనరల్ అడ్మిస్ట్రేషన్‌కు రూ. 48.42లక్షలు, పట్టణ ప్రణాళిక రూ.3.50 లక్షలు, 1/3 వంతు వెనుకబడిన ప్రాంతాలకు రూ. 93.25 లక్షలుగా బడ్జెట్ రూపొందించారు.

**రూ.75.19కోట్లతో యాదగిరిగుట్ట బడ్జెట్..**

**యాదగిరిగుట్ట:** మున్సిపాలిటీ 2025–26 బడ్జెట్‌ను గురువారం కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. 2025–26 సంవత్సరానికి రూ.75కోట్ల 19లక్షల 50వేలకు ఆమోదం లభించినట్లు పేర్కొన్నారు. గతేడాది రాబడి రూ.16కోట్ల 46లక్షల 50వేలు వచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది బడ్జెట్‌లో భాగంగా అమృత్ స్కీమ్‌లో రూ.38కోట్ల 64లక్షలు, టీయూఎఫ్ఐడీసీలో కింద రూ.25కోట్లు మంజూరయ్యాయన్నారు. బదిలీ ద్వారా ఆదాయం రూ.35లక్షలు, అద్దెల ద్వారా రూ.1కోటి 50వేలు, పారిశుద్ధ్యానికి రూ.12లక్షల 10వేలు, పట్టణ ప్రణాళికకు రూ.4కోట్ల 91లక్షల 90వేలు, ఇంజనీరింగ్ ఆదాయం రూ.16లక్షలు, ట్యాక్సీల ద్వారా రూ.2కోట్ల 68లక్షల 50వేలు చూపెట్టినట్లు తెలిపారు. వేతనాల ఖర్చులు రూ.1కోటి 80లక్షలు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులు రూ.99లక్షలు, పవర్ చార్జీలు రూ.87లక్షలు, రుణాల తిరిగి చెల్లింపు రూ.35లక్షలు, గ్రీన్ బడ్జెట్ కింద రూ.59లక్షల 66వేలు ఉందన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి మున్సిపాలిటీ 2005–06 ఆర్థిక సంవత్సరానికి రూ. 5 కోట్ల 20లక్షల 38వేల అంచనా బడ్జెట్‌కు ఆమోదం లభించినట్లు గురువారం మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి తెలిపారు. అత్యధికంగా రూ. 2కోట్ల 24లక్షల 73వేలు ఇంటి పన్నుల ద్వారా, స్టాంపుడ్యూటీ నల్లా కనెక్షన్లు, ట్రేడ్ లైసెన్సులు, ఇంటి నిర్మాణ ఫీజులు, ఇతర సాధారణ ఆదాయం కలుపుకుని మొత్తం రూ.2 కోట్ల 95 లక్షల 65వేలు ఆదాయం వస్తుందని అంచనా వేశారు. అదేవిధంగా అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ బిల్లులు, హరితహారం, పార్కుల నిర్వహణ, నీటి సరఫరా, కార్యాలయ సాధారణ ఖర్చులు, వార్డులవారీగా సాధారణ ఖర్చులు కలపుకొని మొత్తం రూ. 5 కోట్ల 16 లక్షల 8వేలు అవుతుందని అంచనాలతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఆదాయం, ఖర్చులు పోను రూ.4.30 లక్షలు మిగులు బడ్జెట్‌ను చూపించారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



భువనగిరి : పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



ఆలేరురూరల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : పాదయాత్ర నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

**ఆలేరురూరల్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం ఆలేరు మండల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పటేల్‌గూడెం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పాదయాత్ర చేపట్టారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గుండ్లగుడెం రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుల ద్వారా సాగునీరు అందించినట్లయితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతందన్నారు. ఎండిన పంటలకుఎకరానికి రూ. 30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్, సత్యరాజయ్య, జూకంటి పౌల్, తులసయ్య, పిక్క గణేష్, శంకరయ్య, యాదగిరి, అశోక్, లక్ష్మీనారాయణ, భాస్కర్, పరుశరాములు, సుధాకర్‌రెడ్డి, అంజయ్య, ఉపేంద్ర, సోములు, అంజమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

**బీటీ రోడ్లు నిర్మించాలి**

**భువనగిరి :** మండలంలోని చీమలకొండూరు నుంచి ముస్త్యాలపల్లి, చీమలకొండూరు నుంచి చొల్లేరు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చీమలకొండూరు గ్రామంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమసమ్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, నాయకులు రావుల పోచయ్య, బాలరా జు,రచ్చ అంజనేయులు, రాజు, రాములు, ఐలయ్య, లాలయ్య, శంకరయ్య, మురళీ పాల్గొన్నారు.

**రోడ్డు మరమ్మతులు చేపట్టాలని పాదయాత్ర**

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని పెద్దరావులపల్లి నుంచి పోచంపల్లి వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మండలకేంద్రం నుంచి వయా పెద్దరావులపల్లి మీదుగా జిల్లా కేంద్రమైన భువనగిరి వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. గుంతలమయమైన పెద్దరావులపల్లి వరకు సింగిల్‌రోడ్డుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలో పూర్తయిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పేదలకు ఇవ్వాలని కోరారు. పోచంపల్లి ప్రాథమిక ఆస్పత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల, పట్టణ కార్యదర్శులు కోట రాంచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, మాజీ కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, నాయకులు గూడురు అంజిరెడ్డి, బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, నోముల కృష్ణారెడ్డి, జంగయ్య, భిక్షపతి, పత్తి బిక్షపతి, పుష్పలత, కమలమ్మ, కోట అశోక్, మల్లారెడ్డి, కోట రమేశ్, సత్తయ్య, రాంచంద్రారెడ్డి, వీరారెడ్డి, రాజు, అనసూయ, సోమయ్య, భూపాల్‌రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జంగారెడ్డి, పాండురంగారెడ్డి, గూని భిక్షపతి, అనిల్ పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు



చౌటుప్పల్ : నామినేషన్ దాఖలు చేస్తున్న న్యాయవాదులు

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు గురువారం పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. వచ్చే నెల 4న జరిగే ఎన్నికల కోసం నామినేషన్లు ఈ నెల 28వరకు వేయనున్నారు. 29న పరిశీలన, మార్చి 1న ఉపసంహరణ ఉండనుంది. కాగా అధ్యక్ష పదవి కోసం బాల్యం వెంకటాచలపతి, ఉపాధ్యక్ష పదవికి రాపోలు వేణు, ప్రధాన కార్యదర్శికి పడమటి మహిపాల్‌రెడ్డి, కోశాధికారికి జెల్ల రమేష్, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శికి దేశగోని శ్రీశైలం, మహిళా ప్రతినిధి పదవికి నకిరేగంటి జ్యోతి, సభ్యులుగా ఎండీ ఖయ్యూం, పి.కిరణ్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల అధికారిగా కానుగుల వెంకటయ్య వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, పిట్టల భిక్షమయ్య, తాడూరి పరమేష్, అల్లి స్వాతి, జక్కర్తి శేఖర్ పాల్గొన్నారు.

**ముగిసిన నామినేషన్ల ప్రక్రియ**

**భువనగిరిటౌన్ :** భువనగిరి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ నామినేషన్ల ప్రక్రియ గురువారం ముగిసింది. అధ్యక్ష పదవి కోసం రెండు నామినేషన్లు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఇద్దరు చొప్పున, ఉపాధ్యక్ష, సహాయ కార్యదర్శి, లైబ్రరీ, సాంస్కృతిక కార్యదర్శికి ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నామినేషన్లు పరిశీలన, శనివారం ఉపసంహరణ అనంతరం పోటీలలో ఉండే జాబితాతో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన పోస్టులు ప్రకటిస్తామని తెలిపారు.

## యూనియన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే జోక్యం తగదు



మాట్లాడుతున్న గొంగిడి మహేందర్ రెడ్డి

**యాదగిరిగుట్ట రూరల్:** ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో జరుగుతున్న యూనియన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడం తగదని డీసీసీబీ మాజీ చైర్మన్, టీఆర్ఎస్‌కేవీ యూనియన్ అధ్యక్షుడు గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ ఆవరణంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ మేలు కలిగేలా టీఆర్ఎస్‌కేవీ, బీఎమ్ఎస్ యూనియన్‌లు కంపెనీ యాజమాన్యంతో వేతన ఒప్పందాలను మాట్లాడతాయన్నారు. విభేదాలకు పోకుండా కార్మికులు తమ భవిష్యత్ కోసం మంచి నిర్ణయం తీసుకుని ఈ రెండు యూనియన్‌లకు మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎమ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, టీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జనరల్ సెక్రటరీలు నాగేందర్ రెడ్డి, బరిగె నర్సింహులు,వర్కింగ్ ప్రెసిడెంట్‌లు రాంచందర్ రెడ్డి, జలేందదర్, ఆలేరు మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, రా ము, పాపయ్య, లక్ష్మీనర్సయ్య, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

**రామన్నపేట:** పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ.అబ్బాస్ అన్నారు. మండలంలోని నీర్నేముల గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన సీపీఎం ప్రజా చైతన్య యాత్ర బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీల నాయకులకు ప్రజలు అవకాశం కల్పించి గెలిపించాలని కోరారు. నీర్నెముల గ్రామ శాఖ అధ్యక్షుడు నాగటి అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పైళ్ల ఆశయ్య, పాదయాత్ర బృందం సభ్యులు జల్లెల పెంటయ్య, బోడ్డుపల్లి వెంకటేశం, బోయిన ఆనంద్, కందుల హనుమంతు, గోరిగి సోములు, గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, మేడి గణేష్, చానకొండ రాము, బోడిగె రజిత, కొమ్ము అంజయ్య, నాగటి ఉపేందర్, వనం ఉపేందర్, బల్లూరి అంజయ్య, కల్లూరు నగేష్, బండ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం

**యాదగిరిగుట్ట రూరల్ :** ప్రజా సమస్యలపై సీపీఐ అలుపెరగని పోరాటం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ గౌడ్ అన్నారు. మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారం ఉన్నా లేకపోయినా కార్మిక, కర్షక, విద్యార్థి, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై సీపీఐ ప్రశ్నిస్తుందన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కాటం శ్రీకాంత్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్,మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, గోరేటి రాములు, సుబ్బూరి నర్సయ్య, స్వామి, అంజయ్య, శ్రీకాంత్, సంజీవ, సాగర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో అగ్నిగుండాలు



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

**రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ శంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అగ్నిగుండాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతా మహా రుద్రాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో అలరించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామాల్లో డప్పుల చప్పుళ్ల, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు చేశారు. అనంతరం ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన అగ్నిగుండంలో భక్తులు నడిచి తమ భక్తిన చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, మాజీ సర్పంచ్‌లు పున్న నరసింహా, తాళ్లపల్లి సత్తిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు తాటిపాముల శేఖర్, బర్ల బాబురావు, కమిటీ సభ్యులు మొగిలి లింగయ్య, తాటిపాముల స్వామి, ఠాకూర్ బలరాం సింగ్, గంజి రంగయ్య, రావిటి సతీష్, ఆవనగంటి మల్లేశం, జువ్వగోని మధు, ఎడ్ల సత్తిరెడ్డి, కర్రె సంతోష్‌కుమార్, దేవరకొండ ఉపేంద్రచారి, గోదుమల సోమయ్య, పోచబోయిన జంగయ్య, అర్చకులు పందిళ్ళ విద్యాసాగర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

**వలిగొండ :** ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు గంజి అశోక్ అన్నారు. గురువారం మండలంలోని వెల్వర్తి గ్రామంలోని ఆలయ ఆవరణలో ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వెంకట లక్ష్మి, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఎడవెల్లి శివలక్ష్మి, రవ్వ నరేందర్, లింగస్వామి, హరి ప్రసాద్, మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ, పాశం సత్తి రెడ్డి, స్వామి, అంజయ్య, శ్రీనివాస్, విజయ, చంద్రయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సంకెళ్ల మైసమ్మ బోనాల ఉత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ సంకెళ్ల మైసమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలు గురువారం ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీ సంకెళ్ల మైసమ్మ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, మహా నైవేద్య నివేదన, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్, చింతల రామకృష్ణ, నోముల మాధవరెడ్డి, సాయిరాం, టింగిల్‌కార్ వెంకటేశం, ఎర్ర వెంకటేశ్, బద్దం రాజేశ్వర్, సుర్వి బాలరాజు, పెద్దిరెడ్డి యాదగిరి, యాదగిరి, నారాయణ, గోపాల్, ఎర్ర పెద్దశంకరయ్య, శనిగారం బాలకృష్ణ, కంఠ్లం, వెంకటేశ్‌నాయక్, మేకల మల్లారెడ్డి, జంగారెడ్డి పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడిగా శ్రీనివాస్



నియామక పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రానికి చెందిన శివార్ల శ్రీనివాస్ యాదవ్‌ను బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ గురువారం నియామక పత్రం అందజేశారు.

## దుర్గమ్మ ఆలయంలో చోరీ

**చౌటుప్పల్ రూరల్:** మండలంలోని పతంగిలోని దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగినట్లు సీఐ మన్మధకుమార్ గురువారం తెలిపారు.వివరాల ప్రకారం .. గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి ఆలయంలోని హుండీ పగలగొట్టి అందులో ఉన్న నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బ్రహ్మచారికి ప్రకృతి రత్న అవార్డు

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రానికి మోత్కూరు బ్రహ్మచారికి ప్రకృతి రత్న అవార్డు లభించింది. గో ఆధారిత సాగు వ్యవసాయంపై ఎన్‌టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో ఇటీవల నిర్వహించిన సదస్సులో ఆయన అవార్డును అందుకున్నారు.

## అగ్నివీర్‌కు ఎంపిక



దర్శనం ప్రశాంత్

**రాజాపేట:** మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన యువకుడు దర్శనం ప్రశాంత్ అగ్నివీర్‌కు ఎంపికయ్యాడు. సంవత్సర కాలంగా ఆర్మీ పోటీ పరీక్షలకు సిద్ధమై 2024లో పరీక్ష రాశాడు. మెడికల్, ఫిజికల్ పరీక్షల్లో అర్హత సాధించాడు. గురువారం సాయంత్రం ప్రకటించిన ఫలితాల్లో ప్రశాంత్ ఆర్మీ జనరల్ డ్యూటీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.

## బొమ్మగాని ధర్మభిక్షంకు నివాళి



ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**అడ్డగూడూరు :** మండల కేంద్రంలో గురువారం బొమ్మగాని ధర్మ భిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ధర్మభిక్షం ఆశయసాధకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేఖల శ్రీనివాస్, ఉప్పల శాంతి కుమార్, యాదగిరి, వంశీ కుమార్ ,శివరాజ్, తరన్, రవి పాల్గొన్నారు.

## ఉన్నతస్థాయికి ఎదగాలి

**వలిగొండ :** విద్యార్థులు చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంఈఓ భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని నాగారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన కంపాక్స్ బాక్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జీవన జ్యోతి, ఉపాధ్యాయులు జిలాని, స్వామీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.